॥ సుందరకాండ పఠనం – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 17.12.2020 ॥

01. పల్లవి : వెట్టి వలపు చల్లకు విష్ణుమూరితి నాతో ।
వెట్ట దీర మాటాడు విష్ణు మూరితి ॥ ॥ వెట్టి వలపు ॥

02. చరణం : వినయము సేసేపు విష్ణుమూరితి నీవు ।
వెనకటి వాడవెగా విష్ణుమూరితి ।
వినవయ్యా మా మాటలు విష్ణుమూరితి మమ్ము ।
వెనుకొని పట్టకుమీ విష్ణుమూరితి ॥ ॥ వెట్టి వలపు ॥

03. చరణం : వెరవుగల వాడవు విష్ణుమూరితి నేడు ।
వెరగైతి నిన్ను జూచి విష్ణుమూరితి ।
విరివాయె నీ మాయలు విష్ణుమూరితి నాకు ।
విరులిచ్చే వప్పటికి విష్ణుమూరితి ॥ ॥ వెట్టి వలపు ॥

04. చరణం : వెలసె నీ సేతలెల్ల విష్ణుమూరితి మా ।
వెలుపల లోన నీవె విష్ణుమూరితి ।
వెలలేని శ్రీ వేంకట విష్ణుమూరితి కూడి ।
విలసిల్లితివి నాతో విష్ణుమూరితి ॥ ॥ వెట్టి వలపు ॥

\- - -